— రైతు బలం... దేశం బలం —

వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )

గురువారం
16 జూలై 2026

• సంపుటి : 01
• సంచిక : 01
• పేజీలు : 04
• వెల : రూ. 5/-

వ్యవసాయం సమాచారం | మార్కెట్ సమాచారం | వాతావరణ సమాచారం | ధరలు, లాభాలు | పశుసంవర్ధకం | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.net.in | info@tmedia.in

Follow Us:

T MEDIA



# పుట్టిన వెంటనే పిల్లలను పశువులు ఎందుకు నాకుతాయి?

కొత్త జీవానికి జన్మనివ్వడం ప్రతి తల్లి జీవితంలో అత్యంత కీలకమైన ఘట్టం. మనుషుల మాదిరిగానే పశువులు కూడా తమ పిల్లలపై అపారమైన మమకారాన్ని చూపిస్తాయి. అందులో భాగంగానే ఆవు, గేదె, మేక, గొర్రెల వంటి జంతువులు పిల్ల పుట్టిన వెంటనే దానిని నాలుకతో నాకడం ప్రారంభిస్తాయి. చాలామంది దీనిని ప్రేమకు గుర్తుగా భావించినప్పటికీ, దీని వెనుక ఎన్నో శాస్త్రీయ కారణాలు దాగి ఉన్నాయి.




- పిల్ల పుట్టిన సమయంలో దాని శరీరంపై అమ్నియోటిక్ ద్రవం, పలుచని పొరలు ఉంటాయి. తల్లి వాటిని నాలకతో నాకి శుభ్రం చేస్తుంది. దీని వల్ల పిల్ల శరీరం పొడిగా మారి చలి బారిన పడకుండా ఉంటుంది.
- అలాగే నాలకతో నాకడం వల్ల చర్మానికి ఉద్దీపన కలిగి రక్త ప్రసరణ వేగవంతమవుతుంది. ఇది పిల్ల త్వరగా శ్వాస తీసుకోవడానికి, శరీర ఉష్ణోగ్రతను నిలబెట్టుకోవడానికి సహాయపడుతుంది.
- తల్లి పిల్లను నాకడం వల్ల మరో ముఖ్యమైన ప్రయోజనం తల్లి–పిల్లల మధ్య బంధం బలపడడం. పిల్ల శరీర వాసనను తల్లి గుర్తుంచుకుంటుంది. దీంతో తన పిల్లను సులభంగా గుర్తించి పాలివ్వడం, రక్షించడం చేస్తుంది.
- పిల్ల కూడా ఈ స్పర్శ వల్ల చురుకుగా మారుతుంది. కొద్దిసేపట్లోనే లేచి నిలబడేందుకు ప్రయత్నించి, తల్లి వద్దకు చేరుకుని మొదటి పాలను తాగుతుంది.
- ఈ తొలి పాలు, అంటే కొలస్ట్రంలో ఉండే యాంటీబాడీలు పిల్లకు ప్రారంభ రోగనిరోధక శక్తిని అందించి అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి.
- అడవిలో నివసించే కొన్ని జంతువుల విషయంలో ఈ అలవాటుకు మరో ప్రయోజనం కూడా ఉంది. పిల్ల శరీరంపై ఉన్న రక్తం, ద్రవాల వాసనను తగ్గించడం ద్వారా వేటాడే జంతువుల దృష్టికి చిక్కకుండా ఉండే అవకాశం పెరుగుతుంది.

అందువల్ల పుట్టిన వెంటనే తల్లి పశువు పిల్లను నాకడం అనేది కేవలం ప్రేమను వ్యక్తపరచే చర్య మాత్రమే కాదు. పిల్ల ఆరోగ్యంగా పెరగడానికి, శ్వాస సక్రమంగా ప్రారంభం కావడానికి, శరీరం వేడిగా ఉండడానికి, తల్లి–పిల్లల మధ్య బంధం ఏర్పడడానికి, అలాగే తొలి పాలు త్వరగా తాగేలా చేయడానికి ప్రకృతి రూపొందించిన అద్భుతమైన సంరక్షణ విధానం.

# మరో వారం వరకు వర్షాలు కురవడం కష్టం!



**హైదరాబాద్ :** రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు క్రమంగా పెరిగిపోతుండగా మరోవైపు ఎండలు దంచి కొడుతున్నాయి. కొద్ది రోజులుగా మోస్తరు వర్షాలతో వాతావరణం కాస్త చల్లబడి ఉపశమనం లభిస్తున్నా, ఇదివరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతలు మళ్లీ వేడిని తలపిస్తున్నాయి. దీనికి తోడు మరో వారం రోజుల దాకా వానలు కురిసే అవకాశం లేదని వాతావరణ శాఖ ప్రకటించింది. బలమైన ఉపరితల గాలులు వీయడంతో ఈ నెల 20 వరకు వర్షాభావ పరిస్థితులే ఉండొచ్చని తెలిసింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వానల్లోనూ 28 జిల్లాల్లో లోటు వర్షపాతమే నమోదైందని తాజాగా వ్యవసాయ శాఖ వెల్లడించింది. కేవలం 5 జిల్లాల్లో మాత్రమే సాధారణంలో వర్షాలు కురిశాయని తెలిసింది. ఈ మేరకు మంగళవారం సర్కారుకు నివేదిక అందింది.




## మళ్లీ గరిష్ట ఉష్ణోగ్రతల నమోదు :

అప్పుడప్పుడు కురిసిన జల్లులతో కాస్త ఉపశమనం లభించిన ప్రజలకు మళ్లీ ఎండ సెగ పెరుగుతోంది. దీంతో మళ్లీ ఏసీలు, కూలర్లకు పని చెప్పాల్సిన తప్పడం లేదు.

# బొప్పాయి రైతులకు 25 రూపాయలు ధరను కొనసాగిస్తు

**రైల్వే కోడూరు :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి రైతులు 12000 ఎకరాల్లో సాగు చేస్తున్నారని, ఒక్కొక్క మొక్క మొక్క 35 రూపాయలతో రైతులు కొనుగోలు చేశారని నాణ్యమైన విత్తనం లేక, పంట దిగుబడి తగ్గిందని, ధర 25 రూపాయల నుండు, వ్యాపారస్తులు 20 రూపాయలకు తగ్గించారని, సిపిఐ రాష్ట్ర కన్వీనర్ నాయకులు, సీఎచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు, లింగాల యానాయ్య, ఓ ప్రకటనలో వెల్లడించారు.



వారు మాట్లాడుతున్నాడు

గత సంవత్సరం, తైవాన్ విత్తనం 10 పన్నెండు రూపాయలతో కొనుగోలు చేశారని, నేడు నాణ్యమైన తైవాన్ విత్తనం దొరకకపోవడంతో, వ్యాపారస్తులపై ఆధారపడిన రైతులు, 186, 786, రకాలు ఒక మొలక 35 రూపాయలతో కొనుగోలు చేశారని, పంట దిగుబడు తగ్గించిని, ఎరువులు, కూలీలు, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు పెరిగాయి

రాబోయే సంచికలో... • కూరగాయల మార్కెట్ ధరలు • పంటల సలహాలు • పశుసంవర్ధక వైద్య సలహాలు • ప్రభుత్వ పథకాల సమాచారం